
Visit us @ http://epaper.suryaa.com



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి

శుక్రవారం, 12 జూలై 2024

పేజీలు : 03

## విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పలకల పంపిణీ.

**బోధన్, జులై 11, సూర్య మేజర్ న్యూస్**

సాలూర మండల కేంద్రంలోని దళితవాడ ప్రాథమిక పాఠశాలలో గురువారం బీటెక్ విద్యార్థిని లింబూరి తేజస్విని జన్మదినం సంధర్బంగా, ఆమే కుటుంబ సభ్యులు విద్యార్థులకు పలకలు, బలపాలు, నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సంధర్బంగ ఆమే కుటుంబ సభ్యులు మాట్లాడుతూ పుట్టిన రోజు సంధర్బంగ చాలా మంది వృధాగా ఖర్చులు చేస్తారని%ఓ% అలా కాకుండా సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేయాలని సూచించారు. పాశ్చాత్య సంస్కృతిలో భాగంగా కేక్ కటింగ్ లాంటి హంగామా చేయరాదని, అట్టి డబ్బులతో పాఠశాలలో గాని ఇతర సేవా కార్యక్రమాలలో గాని చేపట్టాలని కోరారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం బీనా కుమారి, పాఠశాల కమిటీ చైర్మెన్ రాజమణి, ఐడీసీఎంఎస్ డైరెక్టర్ రాజాగౌడ్, లైబ్రరీ చైర్మన్ స్వామిగౌడ్, సింగడి పాండు, సరిడే సాయిలు, రావుల లక్ష్మణ్, యాదు, సుభాష్,సంతోష్ , జర్నలిస్టు లింబూరి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



## సైన్స్ ల్యాబ్ ను ప్రారంభించిన కామారెడ్డి ఎమ్మెల్యే

**మాచారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, జూలై 11**

పాల్వంచ మండలంలోని ప్రభుత్వ పాఠశాల లో ఏర్పాటుచేసిన సైన్స్ ల్యాబ్ ను కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్య బోధన అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకోవాలని సూచించారు. ఆయన వెంట జిల్లా విద్యాధికారి రాజు మండల బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలందరూ జనాభా నియంత్రణ పాటించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి





**కామారెడ్డి బ్యూరో, సూర్య మేజర్ న్యూస్, జూలై 11**

1987లో జనాభా విస్ఫోటనం ఏర్పడిన సందర్భంగా అప్పటి ప్రపంచ జనాభా 500 మిలియన్లు చేరిందని, ప్రతి జులై 11 వ తారీకున ప్రపంచ జనాభా దినోత్సవం జరుపుకుంటాం అని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నిర్వహించిన ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ జనాభా నియంత్రణ పాటించాలని తల్లి బిడ్డ క్షేమం కొరకు నియంత్రణ పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుబ్బారాణి మాట్లాడుతూ., జనాభా నియంత్రణలో భాగంగా మహిళల కాన్పులు మధ్య ఎడమ పాటించుటకు మరియు కొత్తగా పెళ్లయిన దంపతులు సమయపాలన పాటించి సరైన సమయంలో గర్భధారణ ఆరోగ్యవంతమైన తల్లి బిడ్డల సమాజానికి అందించాలని తెలిపారు. డిసిహెచ్ఎస్ డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ., జనాభా రికట్టడంలో భాగంగా కుటుంబ నియంత్రణల ద్వారా మహిళలకు ఆపరేషన్లు చేయడంలో కీలక పాత్ర వహిస్తుందని తెలియజేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ., జనాభా పెరుగుదలను అరికట్టడంలో వైద్యాధికా వైద్య ఆరోగ్యశాఖ కుటుంబ నియంత్రణలో ఆపరేషన్లు మరియు తాత్కాలిక నియంత్రణలు ఏపీ ఐ యు సి డి అంతర్గత ఇంజక్షన్ల ద్వారా జనాభా నియంత్రణ తల్లి బిడ్డల ఆరోగ్యం క్షేమం కొరకు చాలా రకాలుగా అవకాశాలు ఉన్నాయని ఇవి ప్రజలందరూ పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రమాణ స్వీకారానికి హాజరు కావాలి



**బిక్కనూర్, జూలై 11, సూర్య మెజర్ న్యూస్**

రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు నాగర్తి ప్రీతమ్ పదవి బాధ్యతల స్వీకరణ శుక్రవారం హైదరాబాదులో నిర్వహించడం జరుగుతుందని మండల ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుడుం జీవన్ చెప్పారు. ఈ కార్యక్రమానికి మండలం నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ సభ్యులతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు తరలి వెళ్లాలని ఆయన చెప్పారు. కాగా ప్రీతమ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి తనవంతుగా కృషి చేశారని, ఆయన చేసిన సేవలను గుర్తించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పదవిని ఇచ్చారని, ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మండల ఎస్సీ సెల్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ ఉప్పల బాబు, యూత్ నాయకుడు ద్యాగాల కిరణ్, సింగారపు రవి, జంగం సుధాకర్, గోసు దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పుట్టినరోజు వేడుకలు.

**బీర్కూర్, జులై 11, సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ తనయుడు బాన్సువాడ మున్సిపల్ కౌన్సిలర్ కాసుల రోహిత్ పుట్టినరోజు వేడుకలను కామప్ప చౌరస్తాలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమము లో మాజీ ఎంపీపీ రఘు, శశికాంత్, యామరాములు, కాశీరాం, అవారి గంగారం మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రభుత్వ బోరు బావి స్వాధీనంలో మీనమేషాలు లెక్కిస్తున్న మండల ఎంపీఓ



బిచ్కుంద, జూలై 11, సూర్య మేజర్ న్యూస్

గత వారం రోజుల క్రితం ఇటీవల సూర్య మేజర్ న్యూస్ లో వెల్లడైన కథనానికి అప్పటికప్పుడే స్పందించిన మండల పంచాయతీరాజ్ అధికారి అయినటువంటి షేక్ మహబూబ్ **సూర్య మేజర్ న్యూస్** తో మాట్లాడుతూ., వెంటనే సదరు వ్యవహారంపై విచారణ చేసి బోరుబావిని స్వాధీనం చేసుకొని ప్రజల పరం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పి వారం రోజులు గడుస్తున్న ఇప్పటివరకు ఎలాంటి చర్యలు లేకపోగా సదరు బోరు బావి స్వాధీనంలో మీనమేషాలు లెక్కించడం కనిపించింది. సదరు బోరు బావి 12వ వార్డులో గల రజక సంఘం భవన ఆవరణలో గల బంగారమ్మ ఆలయ స్థలంలో ఉన్నటువంటి విషయమై అప్పట్లో ఇప్పుడు ఎంపీ ఓ గా వ్యవహరిస్తున్న షేక్ మహబూబ్ ఆనాటి రోజుల్లో నాటి పంచాయతీ కార్యదర్శి హోదాలో కొనసాగి తనకు తెలియ దన్నట్లు వ్యవహరించిన ఇప్పుడు ఒక ఎంపీఓ హోదాలో ఉండి ఇలా ఆక్రమార్కులకు వంతపాడే విధంగా మీనమేషాలు లెక్కిస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరించడం దీనికి తోడు ప్రస్తుతం విధి నిర్వహణలో ఉన్నటువంటి బిచ్కుంద పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ సైతం అక్రమార్కుడికి వంత పాడే విధంగా పూర్తి పరోక్ష సహకారం అందించేలా ఎలాంటి శాఖాపరమైన చర్యలు నేటికీ తీసుకోకపోవడం ఆపై విచారణ సైతం తీసుకోకుండా అసలు విషయాన్ని పక్కదారి పట్టించేలా సదరు బోరుబావిని అక్రమార్కుడికి పరం చేయాలన్న ఉద్దేశంతో పావులు కలుగుతున్నట్లు తెలిసింది. విధి నిర్వహణలో భాగంగా రోజువారి కార్యాలయానికి రావడానికి మొహం చాటేస్తూ రహస్యంగా ఎంపీ ఓ తో కలిసి ఓ ప్రైవేటు అద్దె గదుల్లో కార్యకలాపాలు కొనసాగిస్తూ విధి నిర్వహణలు చేసుకొని తన సొంతూరు నుండి రోజువారి రాకపోకలు సాగించడం గమనించదగ్గ విషయం. ఎవరైనా అధికారులు సందర్శించిన పక్షంలో స్థానిక బిచ్కుంద మేజర్ గ్రామపంచాయతీ నుండి అప్పటికప్పుడే పలు రుసుముల రూపంలో పొగయ్యే నిధులతో అతిథ్య మర్యాదల కోసం దుబారా ఖర్చులు చేస్తూ ప్రైవేటు హోటల్లో నుండి భోజన సదుపాయాలను సైతం గ్రామపంచాయతీ నిధుల నుండే వెచ్చిస్తున్నట్లు తెలిసింది. సదరు బోరు బావి స్వాధీనం విషయంలో జిల్లా పంచాయతీ రాజ్ అధికారి ప్రత్యేక చొరవచూపి సదరు విషయమై బహిరంగ విచారణ చేసి బిచ్కుంద ఎంపీ ఓ మహబూబ్ స్థానిక పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ లపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటూ ప్రభుత్వ వ్యవస్థ పనితీరుపై ప్రజలకు నమ్మకం కలిగేలా సదరు అక్రమార్కుడి ఆధీనంలో ఉన్నటువంటి బోరుబావిని స్వాధీనం చేసుకొని, ప్రజా పరమైన పనుల కోసం ప్రజలకు అంకితం చేయాలని ప్రజల నుండి వాదనలు వ్యక్తమవుతున్నాయి.

# విద్యార్థులకు....

## సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమము

ఎడపల్లి, జూలై 11, సూర్య మేజర్ న్యూస్

ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఎడపల్లి సిబ్బంది, విద్యార్థులకు అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరిగింది. వ్యాధులు రాకుండా ఉండాలంటే వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, అన్నం తినే ముందు చేతులు శుభ్రంగా కడుకోవాలని, లేనిచో చేతులకు అంటుకున్న సూక్ష్మజీవులు శరీరంలోకి వెళ్లి వ్యాధుల్ని కలగజేస్తాయని తెలిపారు. అలాగే అధిక జనాభా వల్ల మనకు అనేక రకాలుగా నష్టం వాటిల్లుతుందని కావున జనాభాను నియంత్రించాల్సిన అవసరం ఉందని, దీనివల్ల వాతావరణ కాలుష్యము, ఆహార కొరత లేకుండా ఉంటుందని జీవశాస్త్ర ఉపాధ్యాయులు సంజీవ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సాయిలు, ఏఎన్ఎం మాధవి, రాజమణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# బిక్కనూర్ ప్రభుత్వ ఆసుపత్రికి ఉత్తమ అవార్డు



బిక్కనూర్, జూలై 11, సూర్య మేజర్ న్యూస్

మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి మరో అవార్డు వచ్చింది. కుటుంబ నియంత్రణ పద్ధతులను బాలింతలకు వివరించడంలో మండల వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది చేసిన కృషికి గాను ఉత్తమ అవార్డు లభించింది. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఉన్న జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో గురువారం మండల వైద్యాధికారి యేమిమా కు ప్రశంసా పత్రం తో పాటు జ్ఞాపికను జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వైద్యాధికారి చంద్రశేఖర్ లు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి యేమిమా మాట్లాడుతూ మండలంలోని ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, వైద్య సిబ్బంది సంయుక్తంగా కలిసికట్టుగా విధులు నిర్వహిస్తూ జిల్లాలోని ఉత్తమ ప్రభుత్వ ఆసుపత్రిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ ఉన్నారు.

# వరి నాట్ల పై రైతులకు సూచనలు..

## మండల వ్యవసాయ అధికారులు సూచనలు

బిచ్కుంద, సూర్య మేజర్ న్యూస్, జూలై 11

బిచ్కుంద మండల పరిధిలోని పుల్కల్ గ్రామంలో వరి పంట పొలాలను ఎ. డి ఏ లక్ష్మీ ప్రసన్న పరిశీలించారు. నాట్లు వేసేటప్పుడు తీసుకోవపలసిన జాగ్రత్తలు గురించి రైతులకు తెలియచేసారు. ముఖ్యంగా మండల పరిధిలోని రైతులు ముదిరిన నారు నాటుకోవలసి వస్తే పైన ఆకులు తుంచి వేసి నాటుకోవాలని సూచించారు. అదేవిధంగా కాంప్లెక్స్ ఎరువులను దుక్కిలో మాత్రమే వేసుకోవాలని పై పాటుగా వేసుకోకూడదని సూచించారు. పంట దిగుబడులు సాధించుకునేలా ప్రణాళిక బద్దంగా మెలుకులను పాటించాలని అవసరం మేరకు స్థానిక గ్రామీణ స్థాయి వ్యవసాయ అధికారుల సలహాలను తీసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిచ్కుంద ఏ డి ఏ లక్ష్మీ ప్రసన్న తో పాటు వ్యవసాయ విస్తరణ అధికారి దయానంద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# న్యాయవాదులపై పోలీసుల చర్యలను తీవ్రంగా ఖండిస్తూ

## విధులను బహిష్కరించిన బోధన్ న్యాయవాదులు




బోధన్, జులై 11, సూర్య మేజర్ న్యూస్

నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని న్యాయస్థానముల సముదాయంలో బార్ అసోసియేషన్ తరపున మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి, ఈ సందర్భంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోశెట్టి, కోటేశ్వరరావు మాట్లాడుతూ., పోలీసులు నూతన చట్టాల నేపంతో ఏదైతే భద్రాచలం, సిద్దిపేట లోని న్యాయవాదులను దండించడం, సంకెళ్లు వేసి తీసుకువెళ్లడం చేసిన చర్యలు చాలా అమానుషమని వీటిని బోధన్ బార్ అసోసియేషన్ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని తెలుపుతూ ఒక రోజు విధులను బహిష్కరించారు. చట్టాన్ని పరిరక్షించడం పోలీసుల బాధ్యతని, న్యాయాన్ని సరైన మార్గంలో తీసుకువెళ్లడం న్యాయవాదుల బాధ్యతని, పోలీసులు, న్యాయవాదులు ఇరువురు నాణ్యానికి రెండు వైపులా ఉంటారని ప్రజలకు న్యాయం చేసే విధంగా విధులను నిర్వహిస్తారని తెలుపుతూ పోలీసులు ఇకనైనా తమ విధులను సక్రమంగా నిర్వహించాలని, న్యాయవాదుల పట్ల చేసిన అమానుష ఘటనకు ఉన్నతాధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని, లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా బార్ అసోసియేషన్ తరపున చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులతోపాటు బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ ను సన్మానించిన

### టిపిసిసి ప్రధాన కార్యదర్శి

బిక్కనూర్, జూలై 11, సూర్య మేజర్ న్యూస్

రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజును రాష్ట్ర టిపిసిసి ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న కాసుల బాలరాజుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ సహకారంతో ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ పదవి లభించిందని, కాసుల బాలరాజు కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు మరువలేనివని, భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు సాధించాలని ఆకాంక్షించారు.



## కార్యకర్తల సమావేశంలో

### జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు దంపతులు

– ఘన సన్మానాలతో స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

బిచ్కుంద, జూలై 11, సూర్య మేజర్ న్యూస్

బిచ్కుంద మండలం వాజిద్ నగర్ గ్రామంలో కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి విచ్చేసిన ఎమ్మెల్యే దంపతులను గ్రామస్థులు ఘనంగా సన్మానాలతో సత్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాటాడుతూ గత పది సంవత్సరాలలో బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాళా తీయిస్తే నేడు ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హంగులు ఆర్భాటా లకు పోకుండా, అనవసరపు ఖర్చులు తగ్గిస్తూ ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ వ్యవస్థలను గాడిలో పెడుతున్నారన్నారని అదేవిధంగా తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి శాయశక్తుల కృషి చేస్తూ అభివృద్ధి పనులను చేపడుతున్నానని పార్టీలో చేరికల పట్ల కార్యకర్తలు ఎవరూ నిరాశ నిస్పృహాలకు గురికాకుండా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడ్డ ప్రతీ ఒక్కరికీ తగిన ప్రాధాన్యత ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా కార్యకర్తల సమావేశానికి వచ్చిన ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు దంపతుల సమక్షంలో వాజిద్ నగర్గ్రామ మాజీ సర్పంచ్ తోట అనసూయ లక్ష్మీనారాయణ దంపతులు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారితో పాటు గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు దంపతులతో పాటు కాంగ్రెస్ నాయకులు గోపాల్ రెడ్డి, భూమయ్య, మొగులయ్య లతో పాటు మాజీ సర్పంచ్ అనూయా లక్ష్మీ నారాయణ దంపతులు మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



## నేడు సంతోషిమాత ఆలయ వార్షికోత్సవం

బిక్కనూర్, జూలై 11, సూర్య మేజర్ న్యూస్

మండల కేంద్రంలోని స్థానిక నగరేశ్వర ఆలయ ఆవరణలో ఉన్న సంతోషిమాత ఆలయ వార్షికోత్సవం నేడు శుక్రవారం నిర్వహించడం జరుగుతుందని, ఆర్యవైశ్య సంఘ మండల అధ్యక్షుడు గజవాడ నాగరాజు చెప్పారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఆలయ వార్షికోత్సవాల్లో భాగంగా ఆలయంలో ప్రత్యేక అర్చనలు, కుంకుమ పూజలు, అభిషేకాలు, ఇతర పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అనంతరం ఆలయ ఆవరణలో భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు, ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకోవాలని ఆయన చెప్పారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక......

### భారీ వాహనాలను పట్టుకుని పోలీసులకు అప్పగించిన ప్రజలు

- కేసు నమోదు చేసిన బిచ్కుంద ఎస్సై
- రోజువారీగా అర్ధరాత్రులు మొదలుకొని తెల్లవారులు 8 గంటల వరకు యదేచ్ఛగా ట్రాక్టర్లలో అక్రమ ఇసుక రవాణా
- విధి నిర్వహణలో నిర్లక్ష్యం చూపుతున్న సంబంధిత మండల పర్యవేక్ష శాఖలు



బిచ్కుంద, జూన్ 11, సూర్య మేజర్ న్యూస్

ఒకవైపు ఇసుక క్వారీల విషయమై పచ్చని పల్లె ప్రాంతాల్లో అన్నదమ్ముల కలిసిమెలిసి ఉండే ప్రజల మధ్య చిచ్చు పెడుతూ అవసరమైతే పల్లె ప్రాంతాల వాతావరణం కలహాలను సృష్టిస్తున్న ఇసుక క్వారీలు తాజాగా గురువారం సైతం తమ తప్పుడు పనులకు అడ్డే లేదన్న విధంగా మళ్లీ అనుమతుల మాటున పంట భూముల్లో పేరుకుపోయిన ఇసుక మీటల తరలింపు పేరుతో వెలసిన ఇసుక హసగుల్ క్వారీలో దక్కించుకున్న యజమాన్యాలు ఎలాంటి వే బిల్లులు లేకుండా యదేచ్ఛగా అక్రమ ఇసుక రవాణాను భారీ వాహనాల ద్వారా తరలింపులు చేస్తున్న క్రమంలో పలువురు ప్రజలు స్వచ్ఛందంగా రోడ్లపైనే ఎక్కడికక్కడ నిలుపుదల చేసి పట్టుకొని స్థానిక అధికారులకు అప్పగించారు. ఈ విషయమై స్థానిక అధికారులు పట్టుకొని పోలీసులకు అప్పగించగా స్థానిక ఎస్సై ఐదు భారీ ఇసుక వాహనాలపై కేసు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. ఈ విషయమై మైన్స్ అధికారులకు అప్పగించాలా లేదంటే స్థానిక రెవెన్యూ అధికారుల చెంతకు చేర్చి నామమాత్రపు ఫైన్ లతో వాటిని అప్పటికప్పుడే వదిలేస్తారా అన్న అనుమానాలను స్థానిక ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా రోజు వారీగ అర్ధరాత్రి సుమారు 12 గంటల మొదలుకొని వేకువజామున ఉదయం 8 గంటల వరకు ఇసుక ట్రాక్టర్లు బిచ్కుంద మండల పరిధిలోని ఆయా మాజీర పరివాహక ప్రాంతాల నుంచి ఇలాంటి అనుమతులు లేకుండా భారీ శబ్ద కాలుష్యంతో జనావాసాల్లో ఇబ్బందులు తలెత్తేలా తరలిపోతున్న గస్తీ పట్రోలింగ్ నిర్వహించే పోలీసులు కానీ స్థానిక రెవెన్యూ అధికారులు గానీ మైన్స్ ప్రత్యేక బృందాలు గానీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో అక్రమ ఇసుక ట్రాక్టర్లు మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా రోజువారిగా తమ అక్రమ దందాలను సాగిస్తున్న పట్టించుకునే నాథుడే లేదన్న విధంగా మండల పరిస్థితి తయారయింది. అధికారులు తమ ఇష్ట రీతిన విధి నిర్వహణలు చేస్తూ ప్రభుత్వ మరియు ప్రజలకు సంబంధించిన ప్రకృతి సంపదను దోచుకు పోతుంటే ప్రభుత్వం ద్వారా నెల నెల జీతభత్యాలు పొందే అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం ఏంటన్న వాదనలు ప్రజల నుండి వినవస్తున్నాయి. ఇకనైనా సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ఈ వ్యవహారంపై దృష్టి సారించి బాధ్యులపై శాఖపరమైన చర్యలు తీసుకుంటూ ఎలాంటి అక్రమాలు చోటు చేసుకోకుండా చూడాలని పలువురు మండల ప్రజలు కోరుతున్నారు.

## రైతుల రుణమాఫీ చేయాలని రైతు సత్యాగ్రహ దీక్ష.



కామారెడ్డి జిల్లా ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్, జూలై 11

భారతీయ కిసాన్ మోర్చా రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జిల్లా కేంద్రంలోని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని, ఎకరాకు 15 వేల రైతుబంధు చెల్లించాలని డిమాండ్ చేస్తూ రైతు సత్యాగ్రహ దీక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ., కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఎటువంటి ఆంక్షలు లేకుండా రైతులకు రెండు లక్షల రుణమాఫీ భేషరతుగా మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోకి కట్టుబడి రైతు భరోసా పేరుతో సాగు చేస్తున్న ప్రతి ఎకరాకు 15వేల రూపాయలు ఆర్థిక తోడ్పాటును అందించాలని డిమాండ్ చేశారు .కౌలు రైతులకు సైతం ఎన్నికల సమయంలో ఈ ప్రభుత్వం చెప్పిన విధంగా సంవత్సరానికి 15000 ఆర్థిక సహకారం అందించాలని అన్నారు. వ్యవసాయ కూలీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని సంవత్సరానికి 12,000 వెంటనే అమలు చేయాలని తెలంగాణలో ప్రధానమంత్రి పంటల భీమ యోజనము వెంటనే అమలు చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కామారెడ్డి అసెంబ్లీ కన్వీనర్ లక్ష్మారెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గంగారెడ్డి, నాయకులు విపుల్ వేణు, వెంకట్, రాజు, రంజిత్, శ్రీధర్, శ్రీనివాస్, భరత్, రజనీకాంత్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.